


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 26 జూన్ 2025 పేజీలు 05




## విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి

▶ ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ▶ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన ▶ పాఠశాల ప్రారంభం రోజే ఏక రూప దుస్తుల,పాఠ్య పుస్తకానల అందజేత ▶ రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద

2లో

## నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం



**● ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా ● ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు ● రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేరుస్తున్నామని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జైపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణలతో కలిసి హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ( మిగితా...2లో )

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతిగదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్‌రూమ్ లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని



సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ( మిగితా...2లో )

## పిడిఎస్ రైస్ తరలిస్తున్న నిందితుడి అరెస్ట్

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో పిడిఎస్ రైస్ ను బ్రాండెడ్ రైస్ బ్యాగులో నింపుతూ, ప్రజలను మోసం చేస్తున్న కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.నిందితుడి వద్ద నుండి 50 కిలోల రాయితీ బియ్యం స్వాధీనం చేసుకున్నమని పేర్కొన్నారు.పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఘటనలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి సంబంధించిన ఒకరు షేక్ అస్లాం,చిలుకూరి లక్ష్మీ నగర్‌కి చెందిన వ్యక్తి వద్దనుండి 3 బ్యాగుల్లో 50 కిలోల రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నమన్నారు. అదేవిధంగా మంగళవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ఇద్దరు నిందితులను బుధవారం రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. రిమాండ్కు పంపిన నిందితులలో గూగుల్ వారు రాజేశ్వర్,షేక్ అయుబ్ లు ఇద్దరు శివాజీ చౌక్ లో నిత్యం బ్రాండెడ్ రైస్ బ్యాగుల్లో రాయితీ బియ్యాన్ని నింపి ప్రజలను మోసగిస్తున్నారని వివరించారు.



## నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సెర్ప్ ఎ.పి.ఎం.లు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఇస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లాలో 22 వేల 494 మంది అక్షరాస్యత లేని మహిళలను గుర్తించడం జరిగిందని, వీరిని అక్షరాస్యులుగా



మార్చడంలో సెర్ప్ ఇబ్బంది, ఆపరే టర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని తెలిపారు. ఇప్పటివరకు 10 వేల 227 మంది అభ్యాసకులు, 1 వేయి 67 మంది వాలంటీలను ఎంపిక చేయడం జరిగిందని, అక్షర చేత కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఉల్లాస్ యాప్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ - 2025 గోడ ప్రతులను ఆవిష్కరించారు.అనంతరం సెర్ప్ ఎ.పి.ఎం. లతో సమీక్ష సమావేశం నిర్వహించి స్వయం సహాయక సంఘాల వారికి స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజీల ప్రక్రియ బ్యాంకర్ల సహకారంతో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించిన విధంగా ప్రధానోపాధ్యాయుల సంతకాలు తీర్చుకోవాలని, మహిళ సంఘాలు ఆర్థిక బలోపేతం కొరకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. గిరిజన మహిళ సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ఉత్పాదకత కొరకు 4 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్త కట్కం మధుకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వంగల నాగరాజు, రిసోర్స్ పర్సన్స్ కొప్పుల మోహన్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల వికాసం కోసం ప్రత్యేక కార్యక్రమాలు



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - పరిధిలోని వికాసం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, అందులు, మూగ, చెవిటి, పక్షవాతం, ఆర్టిస్ట్ రోగుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల వికాసం కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో “సితారే జమీన్ పర్” ప్రేరణాత్మక చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది చిత్రాన్ని తిలకించాలని, ఇలాంటి చిత్రాల ద్వారా దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం, ప్రేరణ కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ప్రేరణాత్మక చిత్రాల ద్వారా వినోదాత్మక అనుభవాన్ని అందించడమే కాకుండా దివ్యాంగ పిల్లల పట్ల చూపించాల్సిన శ్రద్ధ, సున్నితత్వం తెలుస్తాయని అన్నారు. విద్యార్థులతో సంభాషించే విధానంపై దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 539 మంది విద్యార్థులు, ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులు, ఆదిలాబాద్ పాఠశాల ప్రిన్సిపల్,ఎ.టి.డి.వో.తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 26 జూన్ 2025

# విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు - విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన- పాఠశాల ప్రారంభం రోజే ఏక రూప దుస్తుల,పార్య పుస్తకానల అందజేత - రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద**





**మంచిర్యాల ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం



వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలో కస్తూరిధా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు వసతిగృహ గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ విద్యా రంగ బలోపేతం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ ఇతర అన్ని నదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో అదనపు వసతిగృహ గదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు. కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు వేస్తూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందించడం. జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ది పొందాలని తెలిపారు. మండలంలోని 10 గ్రామపంచాయతీలకు చెందిన 346 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రదమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

మొదటి పేజీ తరువాయి...
ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అంతకుముందు పదవ తరగతి విద్యార్థులకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ భోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాంలు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టీ బీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**బేల, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్ :**
క్షయ రహిత సమాజమే ధ్యేయమని డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎక్సరే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూటీబీ రహితంగా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభు త్వం చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,తక్కువ సమయంలో లక్షణాలను గుర్తించినట్లయితే మెరుగైన వైద్యం అందించవచ్చని అన్నారు. రెండు వారాల కన్నా ఎక్కువ దగ్గు, ఛాతిలో నొప్పి, రక్తంతో దగ్గు, బరువు తగ్గడం, రాత్రి చెమటలు, ఆకలి తగ్గడం, శ్వాసలో ఇబ్బంది, మెడలో ఉబ్బిన గ్రంథులు వంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్య సలహా తీసుకోవాలని సూచించారు.



## పాఠశాలల్లో భోజన వసతుల్లో నాణ్యత కరువు

**- టిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్**

**బెల్లంపల్లి, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్:**
బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున బెల్లంపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని గవర్నమెంట్ హై స్కూల్, యువసంఘటన హై స్కూల్ సందర్శించండి జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మంచిగా లేదు అని, నాసిరకం అయిన కూరగాయలు, నీళ్ల చారుతో భోజనం పెడుతున్నారు. ఈ విషయం విద్యార్థులు టిఆర్ఎస్వి కి తెలిపారు అని ప్రభుత్వం నుండి అందే సరుకులు సమయానికి రావడం లేదు అని నిర్వాహకులు అన్నారు, ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యార్థుల కోసం ఆలోచించి సరైన సమయానికి నాణ్యమైన సరుకులు ఇవ్వాలి అని, అలాగే విద్యార్థులకు అందించే కాస్మొటిక్స్ అందించాలి అని విద్యార్థుల



విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మధ్యాహ్నం భోజన నిర్వహుకులను ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి అని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్వి డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మాజీ నియోజకవర్గ అధ్యక్షులు మురుకురి శ్రావణ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు అడెపు అరుణ్, కార్యదర్శి వడ్డేపల్లి నితీష్, నాయకులు చాణక్య, రోషన్, సాయి కిరణ్, నవీన్, బిఆర్ఎస్వి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

**- ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా- ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు - రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద.**

మొదటి పేజీ తరువాయి..
ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ది పొందాలని తెలిపారు. బుధవారం మండలంలోని 11 గ్రామపంచాయతీలకు చెందిన 316 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, గతంలో అందించిన 198 మంది లబ్దిదారులతో కలిపి మొత్తం 514 మందికి అందించడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలంలో 117 మంది లబ్దిదారులకు పట్టాలు అందించడం. జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వానాకాలం వంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి



చేస్తుందని తెలిపారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిది,సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా పథకాల ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని తిర్యాణి మండలం పంగిడి మాదర గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, త్రాగునీరు, విద్యుత్, విద్య, గిరిజన రైతులకు వ్యవసాయ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనులకు కుల ధృవీకరణ పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు బ్యాంకు ఖాతాలు తెరిపించడం జరిగిందని అన్నారు. అంతకు




ముందు మండలంలోని భీంజీ గూడా గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లను సందర్శించి విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాల కల్పన, త్రాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం భవనాల నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంగిడి మాదర గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, తరగతి గదులు, పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. కిచెన్ గార్డెన్, పాఠశాలకు నూతనంగా మంజూరైన ప్రయోగశాల సామాగ్రిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల అధిక దోపిడీ ఎవరు అరికట్టాలి

**నస్పూర్, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలో విద్యను వ్యాపారంగా మార్చుకొని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని, ఈ అధిక దోపిడీని ఎవరు అరికట్టాలి అని, మాదిగ స్టూడెంట్ ఫోరం ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ



సంజయ్ మాదిగ నస్పూర్‌లో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల నగరపాలక పరిధిలో ఉన్న అన్ని స్కూళ్లలో విద్యను విద్య లాగా చూడడం లేదు అని, వ్యాపారంగా మార్చుకొని, అధిక దోపిడీ చేస్తున్నారని అన్నారు. అయినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని అన్నారు. పాఠశాలలో బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, స్టేషనరీ ఇలా అన్ని స్కూళ్లలోనే అమ్ముతున్నారని, అయినా అధికారులు నిమ్మకు నిరీత్తినట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్కూల్ యాజమాన్యం జలగ లాగా, విద్యార్థుల తల్లి తండ్రుల నుంచి రక్తం తగినట్టు, అధిక మొత్తంలో ఫీజుల వాసులు చేస్తున్నారు. ఇకనైనా జిల్లా విద్య అధికారులు స్పందించి, అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల మాదిగ స్టూడెంట్ ఫోరమ్ ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, కొండ్ర ఉదయ్ మాదిగ జిల్లా ఇంచార్జి, అట్కాపురం సమ్మయ్య మాదిగ ఎం. హెచ్. డి నస్పూర్ పట్టణ అధ్యక్షులు సిపెల్లి సాజన్ మాదిగ ఎం హెచ్ డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ మండల కేంద్రంలో మంత్రి వివేక్ ఇందిరమ్మ పట్టాల పంపిణీ

**జైపూర్, జూన్ 25 ,సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండల పరిధిలోని 11 గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు కలెక్టర్ కుమార్ దీపక్ మండల అధికారులతో కలిసి బుధవారం స్థానిక రైతు వేదికలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ప్రధాన అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి ,శిక్షణ, పరిశ్రమలు,గనులు,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టి, సామాజిక న్యాయంగా గృహ సహాయాన్ని పేద ప్రజలకు అందిస్తుందని మంత్రి వివేక్ పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు పథకం విజయవంతం చేయడానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.ఈ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణంతో సామాజిక భద్రతను పొంది,ఆత్మగౌరవాన్ని పెంచుకోవచ్చన్నారు.సొంత ఇల్లుతో పేద కుటుంబాలకు స్థిరత్వం అందుతుందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని.. అర్హులైన వారికే ఈ పథకం ప్రయోజనాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ, తాసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాబురావు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం

**రామకృష్ణాపూర్, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కొంతమంది దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నందున ఏదైనా జీవనోపాధి కల్పించగలరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు కోరడం జరిగింది, అంతేకాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దివ్యాంగులకు అందరికీ వచ్చే విధంగా చూడగలరు అని వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కొంతమంది దివ్యాంగులకు ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి జీవనోపాధి




కల్పించడానికి మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలంలో టేల (షట్టర్) పట్టే అంత స్థలము ఇప్పించగలరని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పందుల రవి,పట్టణ అధ్యక్షుడు మారపల్లి నరేష్, కార్యదర్శి పోతార వేణి రవికుమార్, తాళ్లపల్లి దుర్గయ్య ఎండి అజిత్, రమణి, లతా రాణి, గోపి పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ వి రాజశేఖర్ రావుకు సన్మానం

**శ్రీరాంపూర్ జూన్ 25 సూర్య మేజర్ న్యూస్:**

జూన్ 30వ తేదీన పదవి విరమణ పొందుతున్న ఎన్ వి రాజశేఖర్ రావు జనరల్ మేనేజర్ మార్కెటింగ్‌కి బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్




ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సంస్థలో వివిధ హోదాలలో 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడిన ఎన్ వి రాజశేఖర్ అభినందనీయులని,పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాష్టైశ్వర్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఆర్కె 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఎస్ఆర్పి 1, 3 గ్రూప్ ఏజెంట్ రవి కుమార్, డీజిఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం ఐఈడి రాజన్న, ఇన్చార్జ్ డీజీఎం పర్సనల్ రాజేశ్వర్, డీజీఎం వర్క్ షాప్ రవీందర్, డీజీఎం స్టోర్స్ మల్లయ్య, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, డి వై సి ఎం ఓ డాక్టర్ పి. రమేష్ బాబు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఎస్ ఈ చంద్ర లింగం, ప్రాజెక్టు ఇంజనీర్లు రామకృష్ణా రావు, నాగరాజు, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ వివిధ గనుల మేనేజర్లు గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**దస్తురాబాద్,జూన్ 25 సూర్య మేజర్ న్యూస్:**

మారకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు "స్లోగన్ రైటింగ్ కాంపిటేషన్ ఆన్ డ్రగ్స్ అవేరేనేస్" ప్రోగ్రాంను దస్తురాబాద్ మండల ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించి మరకద్రవ్యాల నిర్మూలనపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వినీత. పోలీస్ సిబ్బంది. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

**రెబ్బెన, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్:**

వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించే బాధ్యత ప్రతి ఉద్యోగి



పై ఉందని ఖైరగూర ప్రాజెక్ట్ అధికారి నరేందర్ అన్నారు. బుధవారం ఖైరగూర ఓసీపీ లో బొగ్గు నాణ్యతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేసే క్రమంలో నాణ్యతని విస్మరించరాదని ఉద్యోగులకు సూచించారు. కోల్ బెంచీలపై షేల్ వేరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగాలని చెప్పారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి , రవాణా చేసినప్పుడే మార్కెట్లో మన సంస్థకు గుర్తింపు, మన బొగ్గుకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, సేఫ్టీ అధికారి గౌతమ్ రాజేష్ రెడ్డి, పిట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**వాంకిడి జూన్ 24,సూర్య మేజర్ న్యూస్:**

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో వాంకిడి మండలంలోని లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎస్టీ-20, ఎస్సీ-04. మైనార్టీ-3 మొత్తం 27 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతుందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి పీఏసిఎస్ చైర్మన్ జబోరె పెంటు, తహశీల్దార్ డి. కవిత, గిర్దవార్ మాజిత్, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సమక్షంలో జర్నలిస్టులను క్షమాపణ కోరిన కాంగ్రెస్ నాయకుడు

**జర్నలిస్టులు, నాయకులు పట్టణ అభివృద్ధికి పాటుపడాలని మంత్రి వివేక్ సూచన**

**మందమర్రి, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టులను కించపరుస్తూ ఇటీవల కాంగ్రెస్ నాయకుడు పోస్ట్ చెయ్యడంతో చెలరేగిన వివాదం తీవ్ర దుమారంగా మారిన నేపథ్యంలో కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ జర్నలిస్టులకు మంత్రి సాక్షిగా క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. బుధవారం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ కారుణ్య నియామకాల పత్రాల పంపిణీ



అనంతరం మంత్రి వివేక్ తో పట్టణంలోని జర్నలిస్టులు కాసేపు ముచ్చటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహిస్తుంటారని, నిర్భయంగా నిష్పక్షపాతంగా అనేక ఒత్తిడి, నిర్బంధాల మధ్య కలం సైనికులుగా విధులు నిర్వహిస్తున్నామని, జర్నలిస్టుల భద్రతకు, పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని పాత్రికేయులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, పార్టీకి నష్టం కలిగించే పని ఎవరు చేసిన సహించేది లేదని స్పష్టం చేశారు. వివాదాలకు తావు లేకుండా నాయకులు, పాత్రికేయులు కలిసికట్టుగా పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాంలి

**- 4 లెబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**- సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్**

**దస్తురాబాద్,జూన్ 25 సూర్య మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. దస్తురాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవోకు సమ్మె సంబందించిన నోటీస్ బుధవారం రోజున ఇవ్వడం జరిగింది. అనంతరం మండల స్థాయి మీటింగ్ లో సమ్మె బుక్లెట్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమం సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా గల 400 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 1400 మంది కార్మికులకు గత 4 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయి,చాలీచాలని జీతంతోని కార్మికులు కాలం వెల్లదీస్తుంటే, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తేదీన జీతాలు ఇస్తామని ప్రకటించిన అది నేటికీ ఆచరణలోకి రావడంలేదన్నారు.జీతాలు పెండింగ్లో ఉండడం వల్ల కార్మికుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఆగమ్యాగొచ్చారంగా ఉంది పిల్లలు బడికి



పోవాల్సిన సమయంలో జీతాలు రాక కార్మికుల కుటుంబాలు ఇక్కట్లు పడుతున్నాయని. కార్మికులకు రావాల్సిన జీతాలు వెంటనే విడుదల చేయాలి.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు.కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుందని. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమాన్ని దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.కావున కార్మిక ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో ఉన్న కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య,గౌరవ అధ్యక్షులు %ూ%.శ్రీనివాస్, మండల అధ్యక్షులు బి రవి, రాయ నరుసు, శేఖర్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి

**- 14 మంది డిపెండెంట్ లకు నియామక పత్రాల పంపిణీ**

**మందమర్రి, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

ఏరియాలో సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవార్ పట్టణంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో కారుణ్య నియామకం పొందిన 14 మంది డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బొగ్గుగని కార్మికులంటే దివంగత కాక వెంకటస్వామికి ఎనలేని ప్రేమ ఉండేదనీ, ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను మూసి వేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకొని, లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. సింగరేణి సంస్థ వరుసగా లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ద్వారానే సాధ్యమైందన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంస్థ అభివృద్ధికి కృషి చేయకుండా, కేవలం నిధుల వాడకానికే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతానని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి దేవేందర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



**వన మహోత్సవ ఏర్పాట్లు వేగవంతం చేయాలి**

**వాంకిడి జూన్ 24సూర్య మేజర్ న్యూస్:** వర్షాలు మొదలైన గ్రామపంచాయతీలలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన నీలగిరి మొక్కలను ఎస్ పి ఎం వారి ద్వారా అందించడం జరుగుతుందని అలాగే వెదురు మొక్కలను అటవీ శాఖ నుంచి అందించనున్నట్లు తెలిపారు. పండ్ల తోటలు కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పండ్ల మొక్కలు పంపిణీ చేయలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రావణ్ కుమార్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- మానవత్వం చాటుకున్న మహేందర్ జాదవ్**

**నేరడిగొండ జూన్ 24 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సవర్గం గ్రామానికి చెందిన రాథోడ్ సందీప్ ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. మాజీ సర్పంచ్ అయిన మహేందర్ జాదవ్ తన సొంత ఊరు గ్రామస్తుడైన సందీప్ రాథోడ్ అనారోగ్య బారినపడి



హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుడు. ఆయన బాధను చూసి చలించిన మహేందర్ జా దవ్ ఆయన వైద్య ఖర్చులకు పదివేల రూపాయలను అందజేసి మానవత్వం చాటుతున్నారు. సవర్గం గ్రామస్తులు మహేందర్ జాదవ్ కు పదవి లేకపోయినా సమాజ సేవలో భాగమై ఆదుకున్నారని గ్రామస్తులు ఆయనని పలువురు ప్రశంసించారు. అలాగే సర్పస్తూ పాటు గరం సింగ్ జాదవ్ 5వేల రూపాయలను మోతిలాల్ జాదవ్ 3000 రూపాయలు, పి.బి చంద్ యాదవ్ 3000 రూపాయలు, ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్తులు వీరిని అభినందించారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**రామకృష్ణాపూర్, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉపాధి కల్పన, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేపట్టారు. మున్సిపాలిటీ



పరిధిలోని 14 వ వార్డులో 28 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ, చిల్డ్రన్ పార్క్ ఏరియా, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు మంత్రి. అనంతరం 15 లక్షల రూపాయల నిధులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద నిర్మించిన మెట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. తను ఎన్నికలలో వాగ్దానం చేసినట్టుగా క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే అని అన్నారు, అంతే కాకుండా క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేకంగా 15 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే వీటితో ఇంకా అనేక సంక్షేమ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఒడ్నాల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు ఆదర్శనీయం

**- కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి**

**మందమర్రి, జూన్ 25, సూర్య మేజర్ న్యూస్**

విద్యాభివృద్ధికి లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు ఆదర్శనీయం అని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దివంగత అసోసియేట్ ప్రొఫెసర్ జి లింగయ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ హాజరై విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరణించినటువంటి తన సోదరుడు లింగయ్య విద్య కోసం చేసిన సేవలను మర్చిపోకుండా



అతని సోదరుడు చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం మరణించిన వ్యక్తులను మననం చేసుకోవడం ప్రేమకు నిదర్శనం అని, సోదరుని జ్ఞాపకాలను మంచిని విద్యార్థులకు తీసుకు వెళుతూ వారికి అండగా వస్తువులను ఉచితంగా అందజేసే సేవా గుణం అతని సోదరుడు చందర్ కు ఉండటం గొప్ప విషయం అని, ఈ సంస్థకు తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ వేద పండితుడు అనంత ఆచార్యులు ఆశీర్వచనాలు అందజేసి వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద పూజ చేసిన శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడ మంత్రిని ఘనంగా సన్మానించారు. లింగయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంత్రికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు, తహశీల్దార్ సతీష్ శర్మ, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు, చిలుముల శ్రీనివాస్, తుంగపండి శంకర్, భీం పుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

# - పిఓ ఖుష్బు గుప్తా

**గుడిహత్నూర్: జూన్ 25 మేజర్ సూర్య న్యూస్:**

వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఐటీడీఏ పిఓ ఖుష్బు గుప్త అన్నారు.బుధవారం ఉదయం గుడిహత్నూర్ మండలం



కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల వివరాలను మండల వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాని చుట్టు పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రత లేకుండా చూడాలని పంచాయతీ సెక్రెటరీ రాందాస్ కు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏమైన రిపేర్స్ ఉంటే డిఈ అధికారికి తెలపాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

## మరో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..?

### - లక్ష్మి ప్రసన్న ఘటన జరిగి 2నెలల రోజులలోనే
### - వసతి గృహంపై నుంచి దూకిన విద్యార్థిని
### - కళాశాల సిబ్బంది తీరుపై అనుమానాలు

**మంచిర్యాల జూన్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కళాశాల వసతి గృహంపై నుంచి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్యానికి పాల్పడిన ఘటన బుధవారం ఉదయం కలకలం రేపింది. జంగపల్లి లక్ష్మి ప్రసన్న ఘటన మరువక ముందే మరో విద్యార్థిని ఆత్మహత్యానికి పాల్పడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో బీజెడ్సీ సెంకండ్ ఇయర్ చదువుతోన్న ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం మార్తిడ్ గ్రామానికి చెందిన కుమ్మరి స్వప్న (19) అనే విద్యార్థిని మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో వసతి గృహం భవనంపై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్ర గాయాలపాలైన విద్యార్థినినీ హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.

### తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన

గతంలో లక్ష్మి ప్రసన్న అదే కళాశాల భవనం పై నుండి దూకింది. చికిత్స పొందుతూనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. సరిగ్గా 2నెలల రోజుల తర్వాత కుమ్మరి స్వప్న అదే తరహాలో ఆత్మహత్యకు పాల్పడడం తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. మహిళా విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం విషయంలో కళాశాల యాజమాన్యం ఎంతవరకు జాగ్రత్త వహిస్తోంది అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బాధ్యతాయుతమైన విచారణ చేపట్టి అసలు కారణాలు వెలికితీయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పర్యవేక్షణ లోపం వల్లనే ఇదంతా

### పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్

జిల్లా కేంద్రం కాలేజీ రోడ్డులో ఉన్నటువంటి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన రెండు సంఘటనల పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ ఘటనలకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వెళ్తే కళాశాల లోపలికి అనుమతులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన వాపోయారు. అయితే రెండు సంఘటనలు ఒకేలా జరగడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు.ఇంత జరిగిన కూడా సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రెండు సంఘటనలపై విచారణ జరిపి సంబంధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యజమాని వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య

**- రాచకొండ కృష్ణ దంపతులపై చర్యలు తీసుకోవాలి -బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి అని - సీపీఎం, డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధర్నా**






ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్

కొమురం భీం జిల్లా పెంచికల్ పేట మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన రాజశేఖర్ తన యజమాని వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆయన మృతికి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులపై చర్యలు తీసుకోవాలని, కృష్ణ తో పాటు ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని కోరుతూ కాగజ్ నగర్ డిఎస్పీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం. జిల్లా కమిటీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబం నిరుపేద కుటుంబమని కుటుంబం గడవడం కోసమే వాసవి ట్రేడర్స్ (ఫర్టిలైజర్ షాప్ )లో పనిచేస్తున్నాడని అన్నారు. తన అవసరం నిమిత్తం , తన చెల్లి డెలివరీ ఖర్చులకోసం పదివేల రూపాయలు అప్పుగా తీసుకొని పనికి రాలేదని పేరుతో యజమాని వేదించడం చాలా దారుణమని అన్నారు. చివరకు రాజశేఖర్ తల్లితో సైతం ఫోన్ లో తిడుతూ మాట్లాడారని, చివరకు రాచకొండ కృష్ణ దంపతులు చెప్పుతో సైతం కొట్టారని మృతుడు తన వాంగ్మూలంలో తెలిపారని అన్నారు. కృష్ణను రిమాండ్ చేసినట్టుగా అదేవిధంగా ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులలో క్రితం జరగడంతో ఆస్పత్రి ఖర్చులు దాదాపు 5 లక్షల అయ్యాయని, కేవలం ఇతని మీద ఆధారపడే ఆ కుటుంబం ఉంది. కావున యజమాని నుంచి 25 లక్షల రూపాయలు, 5 ఎకరాల భూమినష్టపరిహారం గా ఇప్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వర్కర్స్ కూడా ధైర్యం చెప్పే విధంగా కౌన్సిలింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట.శ్రీనివాస్ , సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నేర్పల్లి అశోక్ పాల్గొన్నారు.



### డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్నా

రాచకొండ కృష్ణ యజమాని వేధింపుల వల్లనే రాజశేఖర్ ఆత్మహత్య. దొంగతనం చేశాడనే నెపంతో వేధింపులు. రాజశేఖర్ తల్లికి కూడా ఫోన్ చేసి దుర్భాషలాడిన రాచకొండ కృష్ణ. పాచిపని చేసైనా అప్పు తీరుస్తామని చెప్పినా వినకుండా దుర్భాషలాడిన రాచకొండ కృష్ణ. రాజశేఖర్ తన సోదరి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రాచకొండ కృష్ణ నుండి పది వేల అప్పుగా తీసుకున్నారు.

### పదివేల రూపాయల అప్పు తీర్చాలని నిరంతరం వేధించిన కృష్ణ.

అప్పు తీర్చిన తర్వాత కూడా ఇంకా 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్. ప్రజలందరి ముందు దారుణంగా బూతులు మాట్లాడుతూ దూషించిన నందుకు మనస్తాపానికి గురై గడ్డి మందు తాగి ఆత్మహత్య.రాచకొండ కృష్ణ ఏళ్ల తరబడి పేదలను రైతులను వేధిస్తున్నారని రైతుల ఆవేదన.మరణ వార్త తెలుసుకొని ఇంటి నుండి పారిపోయిన రాచకొండ కృష్ణ మరియు కుటుంబసభ్యులు. కృష్ణ సతీమణి కూడా డబ్బు కోసం ,పనికి రావాలని వేధించేదని గ్రామస్థుల ఆరోపణ. మరణానికి కారణం రాచకొండ కృష్ణ కుటుంబ సభ్యులేనని స్పష్టం.మృతుడు రాజశేఖర్ కు తండ్రి లేరు,తల్లి ఒక్కరే ఉన్నారు. కుబుంబ బాధ్యతలన్నీ రాజశేఖరే చూస్తున్నారు. తన మరణంతో కుటుంబానికి పెద్దదిక్కు పోయింది. కుటుంబానికి ఎవరూ దిక్కు లేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు రైతు భరోసా సంబరాలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు, వ్యాపారస్తులు ఏకమై రైతులను దోచుకుంటున్నారని,రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు న్యాయం జరగడం లేదని ఆవేదన. ఒక వైపు ఫారెస్ట్ అధికారులు, మరోవైపు వ్యాపారులు రైతులను దారుణంగా వేధిస్తూ, ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నారని ఆవేదన. రైతులను అప్పుల పేరుతో వ్యాపారస్తుల వేధింపులు. నిందితులను చట్ట ప్రకారం హత్యానేరం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్. పోలీసు అధికారులు, కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేసేవరకు కుటుంబం వెంట నిలబడి పోరాడుతామని భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

### నిందితుడైన రాచకొండ కృష్ణను అదుపులోకి తీసుకున్న పెంచికల్ పేట పోలీసులు

తొమ్మిడి లక్ష్మి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం తన కొడుకు తుమ్మిడి రాజశేఖర్ మరణానికి కారణమైన రాచకొండ కృష్ణ మీద క్రైంనం.57/2025 అండర్ సెక్షన్108 బిఎన్ఎస్ పెంచికల్పేట్ మండలంలో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. కేసు వివరాల ప్రకారం రాచకొండ కృష్ణ అను వ్యాపారి దగ్గర తుమ్మెద లక్ష్మి కుమారుడైన తుమ్మిడి రాజశేఖర్ 10000 రూపాయలను అవసర నిమిత్తం తీసుకొని ఇవ్వనందున నిందితుడైన రాచకొండ కృష్ణ తుమ్మిడి రాజశేఖర్ నాన్న బూతులు తిట్టినాడు. ఆ బాధను భరించలేక తొమ్మిది రాజశేఖర్ ఆత్మహత్య ప్రయత్నం చేసి ట్రీట్మెంట్ చెందుతూ చనిపోయినాడు. ఇట్టి మరణానికి కారణమైన రాచకొండ కృష్ణ అనే నిందితుడనీ నిన్న రాత్రి హైదరాబాదులో పోలీసు వారు రాచకొండ కృష్ణని అదుపులోకి తీసుకున్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు

# దూరంగా ఉండాలని పిలుపు

### - మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :** రామగుండము సిపి ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా షి టీమ్ బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని రాజీవ్ నగర్ నందు గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నందు విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించిండం జరిగింది, ఈ సందర్బంగా జిల్లా షి టీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ..డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టీ-ఎస్ఏఎఫ్ఈ అప్లికేషన్ తదితర అంశాల గురించి, పిఓఎస్హెచ్ ఆక్టు సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది..ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ హైమ, కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చన్న,వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

